సర్కారు వైఫల్యాలను ఎండగట్టాలి

మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత
- బీఆర్ఎస్ కార్యకర్తలతో సమన్వయ సమావేశం

సారంగాపూర్, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ప్రశ్నించాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. మండలంలోని రంగపేట, ఒడ్డెరకాలనీ, పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో శనివారం ఆమె బీఆర్ఎస్ కార్యకర్తలతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని పేర్కొన్నారు. కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దని, బీఆర్ఎస్ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తేలు రాజు, గంగారెడ్డి, గంగా రెడ్డి, వెంకటేశ్, రామానుజం, సంతోష్, అరుణ్‌కుమార్, గంగాధర్, నరేశ్, రవి, అలీమ్, శేఖర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో కలెక్టర్ బీ సత్యప్రసాద్

వాలీబాల్ ఆడుతూ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 8: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బేటీ బచావో-బేటీ పడావో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడ పిల్లలు చదువుతో పాటు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని, పీవీ సింధు, సైనా నెహ్వాల్, నిఖత్ జరీన్ దేశానికే పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, అధికారులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

యువత కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాలకు వచ్చిన కలాం స్ఫూర్తి బస్సు యాత్రను శనివారం ఆయన సందర్శించారు. బస్సులో ల్యాబ్ పరికరాలను పరిశీలించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి యాత్రలో భాగంగా రాష్ట్రంలో బస్సు యాత్ర చేపడుతున్నట్లు నిర్వాహకుడు, యువ పారిశ్రామికవేత్త మధులాష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బస్సులో అధునాతన సదుపాయాలతో కూడిన ల్యాబ్ ఉందని, ఇందులో త్రీడీ ప్రింటింగ్ ఓవర్ బోర్డ్స్, అర్బన్ రియాల్టీ వంటి ఆధునిక పరికరాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, తహసీల్దార్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బయో మైనింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

కోరుట్ల: బయో మైనింగ్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కోరుట్ల, ఫిబ్రవరి 8: బయో మైనింగ్ ప్రక్రియంలో వేగం పెంచి నిర్దిష్ట లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని వరంగల్ రీజియన్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ షాహిద్ మసూద్ సూచించారు. పట్టణ శివారు కల్లూరు రోడ్డులోని డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన బయో మైనింగ్ ప్లాంట్ పనితీరును శనివారం ఆయన వరంగల్ రీజియన్ ఎస్ఈ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా షాహిద్ మసూద్ మాట్లాడుతూ, బయో మైనింగ్ నిర్వహణలో కనీస ప్రమాణాలు పాటిస్తూ కోరుట్లను చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఇక్కడ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ ఏఈ లక్ష్మి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

జగిత్యాల, అర్బన్, ఫిబ్రవరి 8: జగిత్యాల మున్సిపాలిటీని వరంగల్ రీజియన్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ షాహిద్ మసూద్ సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింగ్‌పూర్‌లో బయో మైనింగ్ పనులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీనివాస్, ఏఈ శరణ్‌తేజ, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తున్న అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తయ్యరెడ్డి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మెట్‌పల్లి, ఫిబ్రవరి 8: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని మినీస్టేడియంలో శనివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అలాగే, పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో మానసికోల్లాసం, శరీరదృఢత్వంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈనెల 18, 19న హైదరాబాద్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి ఎంపిక చేసిన 25 మంది క్రీడాకారులను పంపించడం జరుగుతుందన్నారు. విశ్రాంత పీడీ ఆల్‌రౌండర్ గంగాధర్, పీఈటీలు అంజయ్య, కార్తీక్, శ్రీలత, రవళి, జ్ఞానేశ్వర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తూముల టాప్‌గేర్ల అపహరణ

పెగడపల్లి, ఫిబ్రవరి 8: పెగడపల్లి మండలం నందగిరి సమీపంలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువకు సంబంధించిన డీ-76, 77,78 తూముల టాప్‌గేర్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఎస్సారెస్పీ వర్క్ ఇన్స్పెక్టర్ మహేశ్ తెలిపారు. ఈ విషయమై శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జకోటియా పెట్రోల్ బంక్ ఎదురుగా గల 212.చ.గజాల ప్లాట్ అమ్మకానికి/లీజుకి కలదు. సంప్రదించండి : సెల్ : 83280 30686, 94400 15501
NTK-335675

CHANGE OF NAME
Bura Maruthi, S/o. Mallesham, H.No. 1-2-7, Ambhikanagar, Sircilla Town, Rajanna Sircilla Dist, Pin. 505301, here by Declared I have changed my son Name from BURA SHIVANSH VIRAT (old) to BURA LAVITH (New)

CHANGE OF NAME
★Gunnala Rajitha, W/o Gunnala Vijay Kumar, my Daughter Name Gunnala Vithika, H.No. 1-52, Satharam, Mallapur mandal, Jagitial Dist, my Daughter Name was changed to Gunnala Manvika.
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పరామర్శ

జగిత్యాల/జగిత్యాల రూరల్/సారంగాపూర్, ఫిబ్రవరి 8: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మాడిశెట్టి సుశీల ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబసభ్యులను శనివారం ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించారు. అలాగే, సారంగాపూర్ మండలం పోచంపేట గ్రామానికి చెందిన కొంగరి జగ్గవ్వ, పెంబట్ల మాజీ సర్పంచ్ పాంపర్తి లింగన్న ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గట్టు సతీశ్, అంకం సతీశ్, కందుల శేఖర్, బత్తుల రమేశ్, చిత్తరి రాజిరెడ్డి, శంకర్, తేలు రాజు, అనంతుల గంగారెడ్డి, వొల్లెం మల్లేశం, కోరుకంటి రాము, సుందరగిరి లక్ష్మీరాజం, మర్రిపెల్లి రాజేశం, తదితరులున్నారు.

సహకార సంఘ సభ్యులకు రుణాల పంపిణీ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 8: జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులకు శనివారం సంఘ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 28.98 లక్షల విలువైన రుణాల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘం పరిధిలోని జగిత్యాల, మోరపల్లి, అంతర్గాం, తాటిపల్లి, హనుమాజీపేట, పొలాస, జాబితాపూర్, పొరండ్ల గ్రామాలకు చెందిన 25 మందికి రుణాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గాజెంగి వేణు, సంఘ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిప్పన్నపేటలో కరెంట్ మోటర్ చోరీ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 8: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో బోగు సతీశ్‌కు చెందిన వ్యవసాయ మోటర్‌ను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వ్యవసాయ బావి నుంచి పొలానికి నీటిని పారించే పైపులను ధ్వంసం చేశారు. పోలీసులు గస్తీ చేపట్టి కరెంట్ మోటర్ల దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

సారంగాపూర్, ఫిబ్రవరి 8: పోచంపేట గ్రామానికి చెందిన కొంగరి జగ్గవ్వ, గురునాథం లచ్చవ్వ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గురునాథం మల్లారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, జోగినిపెల్లి సుధాకర్ రావు, లక్ష్మీరాజం, మర్రిపెల్లి రాజేశం, గోపాల కిషన్, ఏనుగుల మల్లేశ్, తదితరులున్నారు.

ఆరోగ్య కిట్లు, డస్ట్‌బిన్ల పంపిణీ

జగిత్యాల టవర్ సర్కిల్, ఫిబ్రవరి 8: జగిత్యాలలోని వాల్మీకి ఆవాసం సేవా భారతిలో విద్యార్థులకు జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య కిట్లు, డస్ట్‌బిన్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేశ్, జిల్లా బాలల సంరక్షణాధికారి హరీశ్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, కరుణశ్రీ, విజయలక్ష్మి, వాల్మీకి ఆవాసం కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 8: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ రమణ సూచించారు. మల్యాల మండలం పోతారం గ్రామంలో వకులాభరణం శ్రీనివాస్ స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నూకపల్లి జట్టు విన్నర్‌గా నిలవగా రూ. 25 వేలు, మద్దుట్ల జట్టు రన్నర్‌గా నిలవగా రూ. 12500 నగదుతో పాటు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు అయిల్నేని సాగర్‌రావు, మధుసూదన్‌రావు, మాజీ జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, వరణ్‌రావు, గట్టు సతీశ్, మల్లారెడ్డి, రవివర్మ, తిరుపతి పాల్గొన్నారు.

ఎన్డీఆర్ఎఫ్ బృందాల అవగాహన

రాయికల్, ఫిబ్రవరి 8: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీఆర్ చేయడం, ప్రథమ చికిత్స గురించి వివరించారు. ఏఎస్ఐ దేవేందర్, పద్మయ్య, దేవదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ

వెల్గటూర్, ఫిబ్రవరి 8: స్తంభంపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ బీ సత్యప్రసాద్ శనివారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో రిజిస్టర్లు, వంట గది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లో సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నూతన మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. వసతి గృహంలోని ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయాలు, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని విద్యార్థులకు సూచించారు. ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శేఖర్, ప్రిన్సిపాల్ తదితరులున్నారు.

ఇసుక లారీ, ట్రాక్టర్ పట్టివేత

మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 8: అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. శనివారం ఉదయం మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, మెట్‌పల్లి మధ్య ఎల్లమ్మ ఆలయం సమీపంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీని పట్టుకుని డ్రైవర్‌ను విచారించగా ఎలాంటి అనుమతి లేకుండా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు తరలిస్తున్నట్లు తేలింది. ఇసుక లారీని స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవర్ ముత్యం, యజమాని సిద్ధుపై కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. అలాగే, మధ్యాహ్నం మెట్‌పల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో అక్రమంగా ఇసుకను పట్టణానికి చెరవేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.

తోటి ఉద్యోగికి ఆర్థిక సాయం

మల్లాపూర్, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని ఎమ్మార్వీలో మెసెంజర్‌గా పనిచేస్తున్న రవీందర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం ఆయనను మండల విద్యాధికారి దామోదర్‌రెడ్డి, సిబ్బంది కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం తమవంతుగా రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఇక్కడ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేట శివారులో మృతదేహం లభ్యం

మల్లాపూర్, ఫిబ్రవరి 8: ముత్యంపేట గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ రాజు శనివారం తెలిపారు. వేకువజామున ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం కొట్టుకు వస్తున్న క్రమంలో అటుగా పొలం పనులకు వెళ్తున్న రైతులు గమనించి స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సదరు మహిళకు సుమారు 55 ఏళ్ల వయస్సు ఉంటుందని పేర్కొన్నారు.

ఉద్యోగార్థులకు భోజనం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 8: పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉద్యోగార్థులకు స్థానిక ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భోజన సదుపాయం కల్పించి తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. 45 రోజులుగా భోజనం పెడుతున్నామని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

కోరుట్ల, ఫిబ్రవరి 8: ప్రార్థన మందిరాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరుట్ల సీఐ సురేశ్‌బాబు సూచించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ఆయన మసీద్ కమిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఎస్ఐలు శ్రీకాంత్, రామచంద్రం గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలు పెంచాలని వినతి

రాయికల్, ఫిబ్రవరి 8: మైతాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పెంచాలని ఎంపీడీవోకు గ్రామానికి చెందిన తలారి రాజేశ్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో సుమారు 600 ఓట్లు ఉండేలా ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు.

నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

రాయికల్, ఫిబ్రవరి 8: నులి పురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి సతీశ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, మండలంలో 1-19 సంవత్సరాల్లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీపతి రాఘవులు, హెచ్ఐవో సాగర్ రావు, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ఉమారాణి, ఎస్తేరు రాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, రాధ, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

ధర్మపురి, ఫిబ్రవరి 8: ధర్మపురి పట్టణ శివారులోని ఓ వ్యవసాయ బావిలో ప్రమాదశాత్తు పడి ఒకరు మృతి చెందారు. ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమారం మండలం ఈదులలింగంపేట గ్రామానికి చెందిన ఎండీ హమీద్(35) పెయింటింగ్ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. శుక్రవారం ధర్మపురిలో సంగి లక్ష్మణ్ ఇంటికి పెయింటింగ్ వేయడానికి వచ్చాడు. సాయంత్రం 4 గంటల సమయంలో బహిర్భూమికని తోటి పెయింటర్లకు చెప్పి పట్టణ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. మూర్ఛరావడంతో బావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. హమీద్ అన్న నసీరొద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, ఫిబ్రవరి 8: పట్టణంలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభకు సంబంధించి కరపత్రాలను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఈనెల 22న నిర్వహించే మహాసభకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు గంగాధర్, కల్యాణ్, చంద్రయ్య, గంగారాం, రవి, సాయిలు, రాందాస్, సుమన్ తదితరులున్నారు.

భూముల సర్వే

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8: సదర్మాట్ బ్యారేజీలో ముంపునకు గురవుతున్న భూముల్లో శనివారం అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. కోమటి కొండాపూర్ శివారులోని కుర్రు పాంతంలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అధికారులు ట్రాక్టర్‌లో వెళ్లి సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మేడిపల్లి, ఫిబ్రవరి 8: మేడిపల్లి మండలం వల్లంపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. కాగా, విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు మారంపల్లి లక్ష్మణ్‌ను శనివారం మాజీ సర్పంచ్ వెల్మ సమత, నవీన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాయిని మమత, రవిగౌడ్, ప్రధానోపాధ్యాయుడు ఆకుల లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

బైక్ చోరీ

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 8: మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామంలో శనివారం ఇంటి ముందు నిలిపి ఉంచిన బైక్‌ను ఓ బాలుడు ఎత్తుకెళ్లగా, గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వేంపేటకు చెందిన మరిపెల్లి వెంకటేశ్ తన ఇంటి ముందు బైక్ నిలిపి ఉంచి తాళాలు దానికే ఉంచగా, మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ బాలుడు గమనించి ఎత్తుకెళ్లాడు. అలాగే, మార్గమధ్యంలో నిలిపి ఉంచిన మరో బైక్‌కు ఉన్న తాళాలను సైతం జేబులో వేసుకొని వెళ్లాడు. చోరీకి గురైన బైక్ కోసం వెతుకుతున్న గ్రామస్తులకు బాలుడు అనుమానాస్పందంగా కనిపించాడు. బాలుడికి బైక్ సరిగ్గా నడపరాకపోవడంతో వెంబడించి పట్టుకొని మెట్‌పల్లి పోలీసులకు అప్పగించారు. కాగా, సదరు బాలుడు ఇటీవల మెట్‌పల్లి పట్టణంలో ఓ సైకిల్ సైతం ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో బాలుడితో పాటు తల్లికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.

తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 8: రెడ్డి వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం మల్యాల పోలీస్ స్టేషన్‌లో రెడ్డి సామాజిక వర్గం నాయకులు ఫిర్యాదు చేశారు. ఇక్కడ రెడ్డి సంఘం మండల నాయకులు రాంరెడ్డి, భూంరెడ్డి, నరసింహ రెడ్డి, నల్ల జీవన్‌రెడ్డి, లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులున్నారు.

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

జగిత్యాల టవర్ సర్కిల్, ఫిబ్రవరి 8: పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సభ్యులు బొల్లం విజయ్, గౌరిశెట్టి విశ్వనాథం, పీసీ హన్మంత రెడ్డి, వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, పూసాల అశోక్ రావు, సత్యనారాయణ, దిండిగాల విఠల్, కరుణ, రాజేశ్వర్, పబ్బా శివానందం, ప్రభాకర్ రావు, కండ్లే గంగాధర్, ఎండీ యాకూబ్, వీరారెడ్డి, వై వేణుగోపాల్ రావు, ఉప్పుగళ్ల మురళీదర్, ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు సత్కారం



ఉద్యోగులను సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

జగిత్యాల, ఫిబ్రవరి 8: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకున్న విద్యుత్ ఉద్యోగులు ప్రకాశ్, సుమన్, అనిల్ కుమార్, రాంబంటు, రాజేంద్రబాబు, వినోద్‌ను పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో శనివారం సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నునావత్ రా